జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 11 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5


# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...




## స్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్

# విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ – శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ – శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు, జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఓడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల

మిగతా 2 లో...



# భూ వివాదంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్

- మళ్లీ తెరపైకి పిన పాక మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్
- ప్రపోజల్స్ పంప నున్న తహశీల్దార్
- ఆధారం చూపించ మంటున్న గోపాల రావుపేట గ్రామస్థులు

**పినపాక, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో గతసంవత్సరం నవోదయ పాఠశాల నిర్మాణం పేరుతో పచ్చనిపంటపొలాలను సర్వే చేపించి 126 ఎకరాల పంటపొలాలకుస్వాధీన బోర్డులు పెట్టారు. అంతటితో ఆగకుండా ఇన్ని సంవత్సరాలు ఆపోలాలలో సాగుచేసుకున్నందుకు ప్రభుత్వానికి రైతులే తిరిగి డబ్బుచెల్లించాలని. మీరు ఉంటున్న గృహాలు కూడా ప్రభుత్వ స్థలాల్లో కట్టారని మీరు మాట వినకపోతే జేసీబీ లతో కూల కొడతామనే వ్యాఖ్యలు చేసారు అప్పటి తహశీల్దార్ అద్దంకి నరేష్. ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించడంతో భయభ్రాంతులకు

మిగతా 2 లో...

# కాంకేర్ లో ఎన్కౌంటర్

- ఒక మావోయిస్టు మృతి
- మృతి చెందిన మావో యిస్టుపై ఎనిమిది లక్షల రివార్డు
- ఆయుధాలు పేలుడు పదార్థాలు స్వాధీనం





मासा निवासी दक्षिण बस्तर क्षेत्र मिलिट्र कंपनी नम्बर 05 सदस्य ईनाम-08 लाख रुपये

**చర్ల, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ కాంకేర్ జిల్లాలోని పార్తాపూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని గేడబెడ గ్రామంలోని అడవి–కొండ ప్రాంతంలో మంగళవారం పోలీసులకు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి . ఈ ఆపరేషన్ లో భద్రతా దళాలు


మిగతా 2 లో...

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

- సెప్టెంబర్ 21 నుండి వార్షికోత్సవాలను నిర్వహించండి
- ఈ ఏడాది నంబాలతో సహా 366 మంది మృతి
- మావోయిస్టు కేంద్ర కమిటీ లేఖ విడుదల

**చర్ల, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):** సెప్టెంబర్ 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు మావోయిస్టు పార్టీ 21వ స్థాపన వార్షికోత్సవాలను జరుపుకోవాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ బుధ వారం సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీని, పి ఎల్ జి ఏ ను ఐక్య సంఘటనను విప్లమో విప్లవోద్యమాన్ని కాపాడుకుంటూ విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధాన్ని విఫలం చేసేందుకు ప్రజలు వర్గ పోరాటా లతో గెరిల్లా యుద్ధాలతో ముందుకు రావాలని

మిగతా 2 లో...



సందేశం

సీపీఐ (మావోయిస్టు) 21వ స్థాపనా వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి.

పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం.
విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గపోరాటంలో, గెరిల్లాయుద్ధంలో సమీకరిద్దాం.
శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దుకుందాం.
విప్లవోద్యమ వెనకంజ స్థితిని అధిగమించే సమర్థతలను పెంచుకుందాం.

పార్టీ శ్రేణులకు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, విప్లవ ప్రజా నిర్మాణాలకు, ప్రజానీకానికి సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ పిలుపు!

కేంద్రకమిటీ
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

(మొదటి పేజీ తరువాయి...)

ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ గారి పోరాటపటిమ నేటికీ స్ఫూర్తి దాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం మరువరానిదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కలెక్టర్ అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి , అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ వివాదంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్



(మొదటి పేజీ తరువాయి...)

గురైన గోపాలరావుపేట గ్రామప్రజలు పోరాడడంతో కొంత ఉపశమనం లభించింది. రైతులను రాజులం చేస్తామనే ప్రభుత్వాలే రైతుల దగ్గర ఉన్నది గుంజుకొని ఏ ఆధారం చూపకుండా రైతులను బికారులం చేయడం ఎంతవరకు సబబు. ఉన్నపరిస్తులను ప్రజలకు, ఉన్నతాధికారులకు సవివరంగా వివరించాల్సిన మండలస్థాయి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం ఎంత వరకు సబబో అర్థం కావడం లేదు, ఈ రోజు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ప్రస్తుత తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ స్థల పరిశీలన చేసి, ప్రజలతో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఆవశ్యకతను,గ్రామాభివృద్ధి గురించి వివరించారు. భూములు కోల్పోతున్నరైతుల వివరాలను తెలుసుకొని నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఏదైనా ఉపాధి కల్పించుటకొరకు కలెక్టర్ గారిని కోరతామన్నారు.

**ఉపాధి కల్పించకపోతే ఊరుకునేది లేదు :** గ్రామ ప్రజలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మా గ్రామంలో నిర్మిస్తామంటే మాకు సంతోషమే.కానీ మా జీవనాధారాన్ని గుంజుకొని ఏ ఉపాధి హామీ కాని, నష్టపరిహారం కాని ఇవ్వకపోతే మేమెట్ల బ్రతికేదని వాపోతున్నారు. ఉపాధి భరోసా ఇవ్వకుండా మాభూములు గుంజుకుంటే మాకు చావే శరణ్యమని, ఎంతవరకైనా పోరాడతామన్నారు. అధికారులు, ప్రభుత్వం మా ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.

## భార్యపై భర్త కత్తితో దాడి

### గాయాలపాలైన మహిళ

**దమ్మపేట, సెప్టెంబర్10, (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలోని ఏకలవ్య పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద మంగళవారం మధ్యాహ్నం ఘోర సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా భార్యాభర్తలు విడిగా జీవిస్తున్న క్రమంలో భర్త వాడే బుజ్జిబాబు తన భార్య వాడే మునేశ్వరి పై దాడికి పాల్పడ్డాడు. వివరాల ప్రకారం, మునేశ్వరి తన పిల్లల కోసం పాఠశాల వద్ద వేచి ఉండగా, బుజ్జిబాబు అక్కడికి చేరుకుని కోడవలితో దాడి చేశాడు. ఈ దాడిలో మునేశ్వరి మెడ వెనుక భాగం, కుడిచేతికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితురాలి సోదరి పోడియం సుంకరమ్మ ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు కేసు Cr.No: 226/2025 U/S 109 BNS కింద నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## స్వాస్థ్ నారీ – శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు. ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు , మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ




వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు మరియు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

లేఖలో పిలుపునిచ్చారు. గత సంవత్సరం కగార్ యుద్ధాన్ని ప్రతిఘటిస్తూనే 20వ వార్షికోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నామని, ఈ వార్షికోత్సవాల సందర్భంగా యావత్ పార్టీకి, విప్లవం ఉద్యమానికి కేంద్ర కమిటీ నిర్దేశించిన కర్తవ్యాల సాధనకు సంవత్సర కాలంగా కగార్ యుద్ధాన్ని విఫలం చేసేందుకు పార్టీ, పి ఎల్ జి ఏ, స్థానిక నిర్మాణాలు అత్యంత సాహసోపేతంగా కృషి చేశాయని తెలిపారు. ఈ కష్టకాలంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు పి ఎల్ జి ఏ బలగాలకు, ప్రజా నిర్మాణాల కార్యకర్తలకు, ఇతర రంగాల నాయకులకు కేంద్ర కమిటీ విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ఏడాది నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్య సాధన కోసం కృషి చేస్తూ కగార్ యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ , కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, వివేక్, ఉదయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు శర్మ, గౌతమ్, మధు, జయ, రూపేష్, కార్తీక్, నీతి, చేతే, గుడ్డు, సత్యం, అలోక్, పాపన్న, మధు, భాస్కర్, జగన్, అరుణ, విజయ్ లు అమరులయ్యారని పేర్కొన్నారు. ఇదే కాలంలో జిల్లా కమిటీ, కంపెనీ కమిటీ సభ్యులు 26 మంది, ఏరియా కమిటీ సభ్యులు 86, పి ఎల్ జి ఏ సభ్యులు 152, మంది స్థానిక నిర్మాణ సభ్యులు, ప్రజలు 38 మంది, వివరాలు తెలియని వారు 43 మంది ఇలా మొత్తం 366 మంది అమరులైనట్లు లేఖలో వెల్లడించారు. ప్రధానమంత్రి మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల నుండి బీజేపీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ఓట్లను దొంగతనం చేసి గెలుపొందుతోందని లేఖలో ఆరోపించారు. ఇందులో భాగంగానే 2024 ఏప్రిల్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో అనంతరం జరిగిన మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారం హస్తగతం చేసుకుందని లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదాన్ని, దళారీ, నిరంకుశ పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలను అధికారం నుండి కూలదోయడం ద్వారా దేశంలో దోపిడీ లేని నూతన ప్రజాస్వామ్య వ్యవస్థను, సోషలిజాన్ని నెలకొల్పడం కోసం సాగుతున్న నూతన ప్రజాస్వామ్య విప్లవంలో ప్రజలు భాగస్వాములు కావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## పిడుగుపాటు భయం

### – ముగ్గురు మహిళలకు ప్రాణాపాయం తప్పింది

**టేకులపల్లి, సెప్టెంబర్10, ప్రజాజ్యోతి:** మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న పిడుగుపాటు ఘటన గ్రామస్థులను కుదిపేసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం మధ్యలో జరిగిన ఈ ఘటనలో ముగ్గురు మహిళలు అస్వస్థతకు గురయ్యారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన రైతు జార నాగేంద్రబాబు వరి పొలంలో కలుపు తీస్తుండగా, వారికి కొద్ది దూరంలో పిడుగు పడింది. ఈ సందర్భంగా ఈసం రాజమ్మ (38), కడెం పాపమ్మ (54), గొగ్గేలా శిరీష (25) పిడుగుపాటుకు గురై క్షణాల్లోనే అస్వస్థతకు లోనయ్యారు.అప్రమత్తమైన తోటి రైతులు, కూలీలు తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స చేసి, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ముగ్గురి ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు.గ్రామస్తులు, రైతులు వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలని, పిడుగుపాటు సమయంలో పొలాల్లో పనిచేయడం మానుకోవాలని వైద్యులు, స్థానిక అధికారులు సూచించారు.





## కాంకేర్ లో ఎన్కౌంటర్

(మొదటి పేజీ తరువాయి...)

ఎనిమిది లక్షల రివార్డు ఉన్న మావోయిస్టును హతమార్చాయి. ఘటనా స్థలం నుండి 303 రైఫిల్, వాకీ–టాకీ సెట్ ఇతర నక్సలైట్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.సమాచారం ప్రకారం, సెప్టెంబర్ ఏడు నుండి కాంకేర్–నారాయణ్ పూర్ సరిహద్దు ప్రాంతంలో డి ఆర్ జి , బి ఎస్ ఎఫ్ సంయుక్త బృందం శోధన ఆపరేషన్ కు వెళ్లింది. సెప్టెంబర్ తొమ్మిదిన ఆపరేషన్ సమయంలో వారు మావోయిస్టులను ఎదుర్కొన్నారు కాల్పులు ప్రారంభించారు. ఎన్ కౌంటర్ తర్వాత శోధన సమయంలో ఒక పురుష నక్సలైట్ మృతదేహాన్ని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన నక్సలైట్ మాసా అని, అతను పీ ఎల్ జి ఏ యొక్క మిలిటరీ కంపెనీ నంబర్ 05 లో సభ్యుడు అని అధికారులు తెలిపారు. అతనిపై ఎనిమిది లక్షల రివార్డు ప్రకటించారు అని అన్నారు. ఈ ఎన్ కౌంటర్ ను ధృవీకరిస్తూ, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బస్తర్ రేంజ్ సుందర్ రాజ్ పి, కాంకేర్ రేంజ్ డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ అమిత్ తుకారాం కమ్లే, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ బిఎస్ ఎఫ్ (భానుప్రతప్పూర్ సెక్టార్) విపుల్ మోహన్ బాలా ఎస్ ఎస్ పి కాంకేర్ ఐ.కె. ఎల్లిసెల సంయుక్తంగా సమాచారం ఇచ్చారు. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ, బస్తర్ ప్రజల భద్రత శాంతిని నెలకొల్పడానికి భద్రతా దళాలు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాయని ఐజి బస్తర్ సుందర్ రాజ్ పి అన్నారు. మావోయిజం ఇప్పుడు అంతం వైపు పయనిస్తోందని నక్సల్ కార్యకర్తలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారు హింస మార్గాన్ని వదులుకుని ప్రభుత్వ పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని లేకుంటే వారు కఠినమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది అని అన్నారు .

## విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు




**ఇల్లందు, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** 100 రోజుల ప్రణాళిక ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక సంస్థలు అనే అంశంపై క్విజ్, డ్రాయింగ్ ఓటులను మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక సంస్థలు అనే అంశాలపై క్విజ్ , డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ఈ పోటీలను నిర్వహించినట్టు పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని మార్గదర్శన్ హైస్కూల్ ప్రథమ బహుమతి, సింగరేణి పాఠశాల ద్వితీయ బహుమతి, జడ్పిహెచ్ఎస్ బాలికల తృతీయ బహుమతి సాధించడం జరిగిందని, వారికి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ 40వ వర్ధంతి సభ



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వీరనారీమని అమరజీవి కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్రావు భవన్ నందు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని, అన్నారు. భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా వీరోచితంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని అన్నారు.1947 ఆగస్టు 15 న దేశమంతా స్వాతంత్రం వచ్చినా తెలంగాణలో మాత్రం నైజాం నవాబ్, రజాకార్ల పరిపాలన సాగిందని,కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దున్నేవానికి భూమి కావాలని, నీ భాంచాన్ దొరా నీ కాళ్ళు మొక్కుతా ,అనే విధానం నశించాలని, భూస్వాములకు వ్యతిరేకంగా నైజాం నవాబు పరిపాలనను, వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున సాగిన వీరోచిత రైతాంగ సాయుధ తిరుగుబాటుతో నైజాం నవాబు భారత సైన్యానికి లొంగిపోయి తెలంగాణను దేశంలో కలిపారని అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి నాయకత్వంలో పెద్ద ఎత్తున జరిగిన రైతాంగ సాయుధ తిరుగుబాటులో ఐలమ్మ రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించిందని అన్నారు.తాను పండించిన పంటను అక్రమంగా రజాకార్లు ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించినప్పుడు ఎదురు తిరిగి వాళ్ళను తరిమికొట్టినటువంటి సాహసోపేతమైన వీరనారి ఐలమ్మ అని అన్నారు.ఆనాటి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దున్నేవాడికే భూమి అని పోరాడి సాధించినటువంటి పది లక్షల ఎకరాలు భూమి పంచిన క్రమంలో 4,000 మంది సాయుధులు ఆ పోరాటంలో అమరులైనారని ఆ విధంగా సాగిన పోరాటానికి చిట్యాల ఐలమ్మ నాయకత్వంలో అనేకమంది మహిళలు ఆ రజాకార్ల పాలన వ్యతిరేకంగా పోరాడారని కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి నాయకులు ఆ పోరాటాన్ని వక్రీకరిస్తూ కేవలం హిందూ, ముస్లింల, మధ్య జరిగిన పోరాటం కింద చిత్రీకరిస్తూ ఆ సాయుధ పోరాటాన్ని అవమాన పరుస్తున్నారని, ప్రజలందరూ అర్థం చేసుకొని ఆనాడు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీ వల్లనే ఈనాడు తెలంగాణలో ఎక్కువ మంది చేతుల్లో భూమి ఉండటానికి కారణమని ఆనాటి కమ్యూనిస్టు నాయకులు పోరాట యోధులు పోరాట ఫలితంగానే నేటి తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే కాలంలో చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ ,డి లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు, ఎన్. లీలావతి, ఎన్ నాగరాజు, కుంజ శీను, డి రాఘవయ్య,ఎం వీ ఎస్ నారాయణ, మురళి కృష్ణ, భూపేంద్ర,రవి తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ

- సాయుధ తెలంగాణ పోరాట ఫలితమే భూ ఎజెండా
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**కొత్తగూడెం సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం వలన పోరాటంలో పాల్గొనే ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందని అన్నారు. తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిందని ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేడు ఏ పాలకు ప్రభుత్వాలు వచ్చినా భూ ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నారని ఇది కమ్యూనిస్టుల విజయమని కొనియాడారు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పోరాటాలను పేదవాడికి భూమి దక్కేవరకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ విజయగిరి శ్రీనివాస్ వై వెంకటేశ్వరరావు అన్నవరపు ఇందిరా పద్మ సతీష్ విజయ్ రఘు పాల్గొన్నారు.

## భద్రాద్రి హుండీ లెక్కింపులో రూ.1.52 కోట్లు





**భద్రాచలం, సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి :** భక్తుల హృదయాల్లో భగవంతుడిపై విశ్వాసం...ప్రభువు పాదాలపై అపారమైన ప్రేమ...దైవానుగ్రహం కలిసినప్పుడు భక్తి సమర్పణలు ఎలా ఉంటాయో భద్రాద్రి రామాలయంలో బుధవారం మరోసారి ప్రత్యక్షమైంది.ప్రభాత సూర్యకిరణాలు గోదావరి అలలపై సువర్ణ తేజస్సులు విరజిమ్ముతున్న వేళ, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు ఆరంభమైంది. ఆలయం అంతటా ప్రతిధ్వనించిన "జై శ్రీరామ్" నినాదాలు భక్తి తరంగాలను మరింత ఉప్పొంగించాయి.దేవస్థానం ఈవో ఎ. దామోదరరావు ఆధ్వర్యంలో, ఎండోమెంట్ అధికారులు, వాలంటీర్లు, సిబ్బంది భక్తి పూర్వకంగా లెక్కింపును నిర్వహించారు. హుండీలు ఒక్కొక్కటి తెరవబడిన కొద్దీ భక్తుల భక్తి గంగ మరింత ఉప్పొంగింది. మొత్తం లెక్కింపు ముగిసే సమయానికి రూ.1,52,59,499 నగదు ఆదాయం నమోదు అయింది. అయితే నగదు మాత్రమే కాదు, భక్తుల విశ్వాసం బంగారం, వెండి రూపంలోనూ ప్రతిఫలించింది.బంగారు ఆభరణాలు – 89 గ్రాములు, వెండి ఆభరణాలు – 1020 గ్రాములు అంతేకాకుండా, ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన భక్తులు వివిధ కరెన్సీలను ప్రభువు పాదాల వద్ద సమర్పించారు:యూఎస్ డాలర్స్ 624, సౌతాఫ్రికా ర్యాండ్స్ 450, కెనడా డాలర్స్ 230, యూరోస్ 30, ఆస్ట్రేలియా డాలర్స్ 10, యూఏఈ దిరామ్స్ 10, కువైట్ దినార్ 1, సౌదీ రియాల్ 1, అలాగే మలేషియా, సింగపూర్, నేపాల్, ఓమన్, కిర్గిజ్స్తాన్ భక్తుల కానుకలు కూడా హుండీలను నింపేశాయి.ఈవో దామోదరరావు మాట్లాడుతూ,"ప్రతి కానుక, ప్రతి నాణెం, ప్రతి ఆభరణం భక్తుల హృదయంలో ప్రభువుపై ఉన్న ప్రేమను ప్రతిబింబిస్తుంది. శ్రీ సీతారాముల వారి కృపాకటాక్షంతో భక్తులందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనందం లభించాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.లెక్కింపును ముగించిన అనంతరం నగదును ఎస్బీఐ బ్యాంక్ అధికారులకు భద్రపరచి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు భవానీ రామకృష్ణ, శ్రావణ కుమార్, ఆలయ అధికారి సాయిబాబా, కత్తిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

- ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించవద్దు.
- సిఐటియు పిలుపు




**టేకులపల్లి,సెప్టెంబర్10, ప్రజాజ్యోతి:** వెల్ఫేర్ బోర్డు నిధులు బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టేకులపల్లి సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్,అదర్స్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ జినక బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్ ఏ నబి హాజరై,నూతన మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా జినక బాబు,అధ్యక్షులు గా బానోత్ లచ్చిరాం,కార్యదర్శి గా బి.సురేష్, కోశాధికారి ఎం.శోభన్, ఉపాధ్యక్షులు నామ, రమేష్, సహాయ కార్యదర్శులు మాడె రామారావు,బి.వీరు వారితో పాటు కమిటీ సభ్యులుగా సతీష్,గణేష్,రాజు,నాన్ చారి, సతీష్,సేరి, వెంకటేష్, రమేష్,మోహన్,రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం సిఐటియ అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు.పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు నిధులు దారి మళ్లిస్తున్నాయని వారు విమర్శించారు.సంక్షేమ బోర్డులో ప్రైవేటు బీమా కంపెనీలను అనుమతించవద్దని డిమాండ్ చేశారు.సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. నిర్మాణ వస్తువుల ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు.బిల్డింగ్ వర్కర్లకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు, సంక్షేమ బోర్డు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు.సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

## శ్రీ భద్రాద్రి పూలవర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** భద్రాచలం పట్టణంలో పూల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వారందరూ కలిసి శ్రీ భద్రాద్రి, పూల వర్తక సంఘం (సిఐటియు అనుబంధం)వర్క్నూతనంగా ఎనుకొన్నారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పూల వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గమును 13 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కరెడ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా మహమ్మద్ ఖలీల్, కోశాధికారిగా భత్తుల రమాదేవి ఎన్నిక కాగా గౌరవ సలహాదారులుగా బత్తుల రంగారావు, సాయిబాబు గోరంట్ల కామేశ్వరరావు అన్నం నాంచారయ్య అన్నం వెంకటేశ్వరరావు లతోపాటు సభ్యులుగా పొదిలి ఝాన్సీ అన్నం సత్యనారాయణ పొదిలి కస్తూరి గంగాధరి కృష్ణ మువ్వా దమయంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సిఐటియు నాయకులు ఎం బాల నర్సారెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పూలు అమ్ముకొని జీవిస్తున్న వారందరూ ఐక్యంగా సంఘం ఏర్పాటు చేసుకొని ముందుకు నడవడం శుభ సూచకమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన కమిటీ పూల వ్యాపారస్తుల సమస్యలపై నిరంతరం కృషి చేయాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో కార్మికులు చిరు వ్యాపారులు పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. శ్రీ పూల వర్తక సంఘం (సిఐటియు అనుబంధం) కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు నాయకులు గడ్డం స్వామి పూలవర్తక సంఘం వ్యాపారస్తులు నిమ్మగడ్డ రాజా, లంక శివ, సైదులు, భత్తుల ఆంజనేయులు, అలివేలు, గోరంట్ల సూర్యనారాయణ, అన్నెం నాగమణి, అనంతలక్ష్మి, భద్రాచలం, బసవరాజు, వెంకటరమణ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి, వయా ముత్యాలంపాడు వెళ్లే రోడ్డు మూసివేత



**టేకులపల్లి, సెప్టెంబర్10,ప్రజాజ్యోతి:** టేకులపల్లి వయా ముత్యాలంపాడు స్మశాన వాటిక సమీపంలో ముత్యాలంపాడు టేకులపల్లి బీటీ రోడ్డు బుధవారం నాడు మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి రోడ్డు కింద బుంగ పడి నీటి ప్రవాహానికి రోడ్డు కొట్టుకుపోయింది.టేకులపల్లి ముత్యాలంపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి రోడ్డు మరమ్మతులు చేపడితే ఆ మార్గం నుండి రాకపోకలు జరుగుతాయని మండల రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ రహదారి గుండా టేకులపల్లి నుండి ముత్యాలంపాడు కొత్త తండా, తూర్పుగూడెం,పాత తండా, రాంపురం తండా, అర్జునవాడ ,మాలపల్లి అంతే కాకుండా తూర్పు గూడెం మీదుగా సుజాతనగర్ గ్రామాలకు ఈ రహదారి ముఖ్యమైనది దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి వెంటనే కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వాహనదారులు రైతులు రాకపోకలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. బుధవారం కురిసిన వర్షానికి టేకులపల్లి నుండి పెగల్లపాడు, తూర్పుగూడెం వయా స్టేషన్ బేతంపుడి సుజాతనగర్ వెళ్లే మార్గము రేపటి వరకు రాకపోకలు బంద్ ఉంటుందని గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు.

## పొదెంను కలిసిన టీజీఎస్ నాయకులు



**భద్రాచలం, సెప్టెంబరు 10,ప్రజాజ్యోతి :** రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యను బుధవారం టీజేఎస్ (తెలంగాణ జన సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.పినపాక, భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, తెలంగాణ మలి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, పెన్షన్ రూపంలో గౌరవం కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే అభ్యర్థనను కూడా ఆయనకు తెలియజేశారు.ఈ సమస్యలపై స్పందించిన పొదెం వీరయ్య, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా కార్యదర్శి పగడాల కరుణాకరరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎస్.కె. నబీసాహెబ్, ప్రభాకరరెడ్డి, ఎస్‌జీటీ హుస్సేన్, కాకర్ల రామారావు, మర్రి మధుసూదన్ రెడ్డి , రేపాక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , సెప్టెంబరు 10,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## ఆదికర్మయోగి అభియాన్ శిక్షణ ప్రారంభించిన :ఎంపీడీవో

- **తాళ్లూరి రవి.**



**జూలూరుపాడు, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండలంలో ఆది కర్మ యోగిఅభియాన్ కార్యక్రమం రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి బుధవారం ప్రారంభించారు మొదటి రోజు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల గ్రామస్థాయి అధికారులకు రెండు రోజుల శిక్షణ ఇస్తారనీ జిల్లాస్థాయిలో ఐదు డిపార్ట్మెంట్ లకు సంబంధించి శిక్షణ పొందిన ఉద్యోగులు గ్రామస్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇస్తారనీ. మండల పరిధిలోని కరి వారి గూడెం పాపకొల్లు మాచిన పేట గ్రామపంచాయతీలకు సంబంధించి పది గ్రామాల అధికారులకు రెండు రోజుల శిక్షణ లో పాల్గొంటారని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి సమస్యల పరిష్కారానికి నూతన మార్గదర్శనం చూపించడం . స్థానిక స్థాయిలో ప్రజలకు నూతన సాంకేతికత సమాచారాన్ని అందజేయడం. సమావేశాలు ప్రచారం మోడల్ కార్యక్రమాలు నిర్వహిస్తారు . రెండు రోజులు శిక్షణ పొందిన కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వ పాలన అభివృద్ధి తత్వాన్ని మారుస్తూ గిరిజన సామాజిక నెట్వర్క్ బలోపేతం చేస్తారు .వారిది ఉత్తమంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర నిర్వర్తించడం జరుగుతుందనీ శిక్షణ పొందినవారు గ్రామాల్లో ఆదివాసీ కర్మయోగి అభియాన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయనీ ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆరోగ్య శాఖ శిశు సంక్షేమ శాఖ మరియు ఇందిరా క్రాంతి పదం తదితర శాఖలకు సంబంధించి శిక్షణ పొంది వచ్చిన అధికారులు గ్రామస్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. విద్యాశాఖ నుంచి శిక్షణ తీసుకున్న పాపకొల్లు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మీరా సాహెబ్ .పిహెచ్సి వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు. పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



**చర్ల, సెప్టెంబర్ 10: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం పూసుగుప్ప గ్రామం లో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించటం జరిగింది . ఈ సభలో సీ పీ ఏం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ మనదేశం గొప్ప మార్క్సిస్టు మేధావిని కోల్పోయిందని దోపిడీ పాలన పై పార్లమెంట్ లో బయట అనేక పోరాటాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడని అన్నారు . కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతుందని ఆయన విమర్శించారు. ఆదివాసీ గిరిజనులకు పోడు రెవిన్యూ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పూసుగుప్ప గ్రామం లో వేస్తున్న బిటి రోడ్డు నిర్మాణం అంగన్వాడీ బిల్డింగ్, పంచాయతీ ఆఫీస్ నిర్మాణం మధ్యలో ఆపేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి గుఃండి చిన్నబ్బి,ఉయికే రమేష్,ఊయిక రామకృష్ణ,జగపతి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల,పోలింగ్ స్టేషన్లతుదిజాబితా విడుదల

- **ప్రదర్శించిన ఎంపీడీవో తాళ్లూరి రవి.**



**జూలూరుపాడు,సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ వారి జారీ చేసిన సర్క్యులర్ మరియు నోటిఫికేషన్ అనుసరించి రెండవ సాధారణ ఎన్నికలు ఎంపీటీసీ/జడ్పిటిసి 2025 నిర్వహణ కొరకు గాను జూలూరుపాడు మండలంలో ప్రతి ఎంపీటీసీ స్థానాలు మరియు ఒక జడ్పిటిసి స్థానానికి సంబంధించిన ఓటర్ల జాబితాను 61 పోలింగ్ స్టేషన్లో తుది జాబితాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో తాళ్లూరు రవి.ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పార్వతి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సమస్యలపై బైక్ ర్యాలీ





**చర్ల, సెప్టెంబర్ 10: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం మండల సమస్యలైన ప్రధాన రహదారుల మరమ్మత్తులు అదేవిధంగా రైతులకు సరిపడ యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపేనగూడెం వరకు ప్రధాన రహదారిలో బైకు ర్యాలీ నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందచేసారు . టిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు దాదాపు 50 కి పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్న కారణంగా వేల ఓవర్ లోడ్ లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వరకు తిరుగుతున్న కారణంగా వెంకటాపురం మండలం యాకన్న గూడెం బ్రిడ్జి కుంగిపోయి గత మూడు నెలలుగా రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టనట్టే వుంది అని అర్థం అవుతుంది అని అన్నారు .అదేవిధంగా తక్షణమే నష్టపోతున్న రైతులకు 50 వేల టన్నుల మెట్రిక్ యూరియాని అందించాలని దెబ్బతిన్న రోడ్లను మొత్తం బాగు చేయాలని కుంగిపోయిన వంతెనల దగ్గర హై లెవెల్ వంతెనలు నిర్మించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ డి అజీజ్ ,ఎస్ కె సాదిక్, డివిజన్ యూత్ నాయకుడు అనిల్ పోలూరి, సుజాత, బుద్ధ రాజు, తెల్లం లక్ష్మినారాయణ ,సూర్యనారాయణ, రాజు, బుల్లెబ్బాయి, యూత్ అధ్యక్షుడు సతీష్ ,బి సి సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు ,ఎస్ సి సెల్ అధ్యక్షుడు రాము ,కుక్కడపు సాయి, సంతపూరి సతీష్ ,చందు ,మామిడి రాజు, మైపా ఎడ్లరామదాసు ,కొమరయ్య ,అలవాల కృష్ణ ,సుధాకర్, కొంగూరి సోమరాజు, సాంబ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్పూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

## ఎమ్మెల్యే జారె

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం



**దమ్మపేట,సెప్టెంబర్10,(ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట శాసన సభ్యులు ,ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన గొప్ప ఉద్యమకారిణి అని అన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె న్యాయం కోసం భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడి రైతాంగానికి ధైర్యం నూరిపోసిన మహిళగా చరిత్రలో నిలిచారన్నారు,తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్పూర్తిదాయకం కావాలన్నారు, భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారని , చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని,అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని,మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ మనందరికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేటి యువత, మహిళలు ఐలమ్మ గారి జీవితం వారి సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# మండల సిపిఎం పార్టీ ఆద్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి

- దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి చిట్యాల ఐలమ్మ



**దమ్మపేట,సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండల సిపిఎం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ , సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటి ఉపాధ్యక్షులు, జిల్లా కోశాధికారి పిట్టల అర్జున్ రావు, జిలకర పద్మ హాజరైనారు. వారు మాట్లాడుతూ ఐలమ్మ మెరిసే విప్లవ ధృవతార అని, దొరల పెత్తనాన్ని ఎదిరించిన దిశాలి చిట్యాల ఐలమ్మ అని, తెలంగాణ సాయుధ పోరాటంలో దారి చూపిన వీరమాత చిట్యాల ఐలమ్మ అన్నారు, సీనియర్ నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, దొరల పెత్తనాన్ని వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి ఐలమ్మ భూమి సమస్య వేదిక అయింది అన్నారు, దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించారన్నారు, ప్రజా పోరాటాలకు స్పూర్తిగా ఐలమ్మ నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు, మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, సిఐటి నాయకులు మురహరి రఘు, కొలిగిపోగు పెద్దోడు, వెంకటేశ్వరరావు, సిఐటియు అంగన్వాడి రంగానికి చెందిన మండల నాయకులు సూరమ్మ ,శాంతి, పద్మ లక్ష్మి, వెంకటమ్మ, సిఐటి రంగానికి చెందిన మహిళలు, తదితరులు ఉన్నారు.

# గాంధీనగర్ లో గణపతి మండలంలో అన్నదానం



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 10 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ ఐదవ వార్డులో గణేష్ మండపంలో భక్తులకు బుధవారం మహాన్నదానం నిర్వహించారు. భక్తుల పూజలందుకున్న గణనాథుడి ఊరేగింపు నేపథ్యంలో ఉత్సవకమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ బాధ్యులు కేసుపాక వెంకటేశ్వర్లు, కొత్తపల్లి విజయ్, శివ, పద్మ, దుర్గ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సాయిసాహితీ, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేశ్





**దమ్మపేట,సెప్టెంబర్10, (ప్రజాజ్యోతి ):** మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దొడ్డా రమేశ్ మండలం లోని నాగుపల్లి గ్రామలో ఆయిల్ ఫెడ్ మేనేజర్ నాయుడు రాధాకృష్ణ మాతృమూర్తి నాయుడు రాములమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. గండుగులపల్లి గ్రామంలో ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి వైద్యం చేపించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న యువ నాయకులు ఇలప్రోలు సురేష్ ని పరామర్శించారు.ఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు జలగం వాసు,శివ బాబు,నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు మండవ సత్య, బండి ప్రసాద్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆర్టీసీ టిమ్ డ్రైవర్ల ఆందోళన



**భద్రాచలం టౌన్, సెప్టెంబరు 10(ప్రజాజ్యోతి ):** పనిభారం తగ్గించేంతవరకు అధికారుల వైఖరిలో మార్పు వచ్చేంతవరకు ఆందోళన ఆగదని, వెనక్కు తగ్గేదే లేదని మూడోరోజు బుధవారం ఆర్టీసీ టిమ్ డ్రైవర్లు ఆందోళన కొనసాగించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మెరుపు సమ్మెకు దిగిన 60 మంది డ్రైవర్లు విధులకు హాజరుకాకుండా బుధవారం కూడా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దోమలు సైతం లెక్కచేయకుండా అక్కడే నిద్రించి తమ నిరసన తెలిపారు. ఆందోళన చేస్తున్న డ్రైవర్లకు వివిధ రాజకీయ పక్షాల మద్దతు పెరుగుతుండటంతో రీజనల్ మేనేజర్ స్వయంగా చర్చలకు పిలిచి తమ సమస్యలు పరిష్కరించాలని, అప్పటివరకు సమ్మె విరమించేదిలేదని కార్మికులు తేల్చిచెబుతున్నారు. రీజియన్లో ఎక్కడా లేనివిధంగా భద్రాచలం డిపోలో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రధాన కారణం డిపో మేనేజర్ అని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కార్మికులతో చర్చించి టిమ్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని డ్రైవర్లు హెచ్చరిస్తున్నారు.

# అనుమతి లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలపై చర్యలు తీసుకోవాలి

**భద్రాచలం టౌన్,సెప్టెంబరు 10ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని భూపతిరావు కాలనీలో మాలమహానాడు పట్టణ అధ్యక్షుడు అర్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలపై దాడులు నిర్వహించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని లాడ్జీలు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నాయని, ఆలయం చుట్టూ ఉన్న పాత ఇళ్లను లాడ్జీలుగా మార్చి వ్యాపారాలు సాగిస్తున్నారని, ఈ విషయంలో అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో లాడ్జీల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని, అధికారులు ఈ విషయంలో విచారణ జరిపించాలని తక్షణమే లాడ్జీలపై దాడులు చేసి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిని మూయించాలన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు కందుల పాపయ్య, శ్రీను, రమేష్, దేవయ్య, రమణకుమార్, రవి పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం

- గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** భూమి కోసం బుద్ధి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటానికి స్పూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు ఆదర్శం అని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయం ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పోరాటపటి మన ప్రదర్శించిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, ఈ తరం విద్యార్థులు ఎదురవుతున్న కష్టాలను ఛేదించుకుంటూ ముందుకెళ్లి ఆశయాలను సాధించుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువు ఒక్కటే జీవితాలను మార్చే ఆయుధమని,దానిని నిర్లక్ష్యం చేసిన నాడు జీవితాంతం బాధపడాల్సి వస్తుందని అన్నారు. గ్రంథాలయాల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సిద్ధపడుతూ ఉద్యోగాలు సాధించి జీవితాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలజీ మనీ మృదుల ఈశ్వర్ మురళి ఉపేంద్ర పాఠశాల విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 10 (ప్రజా జ్యోతి ):** ఎలాంటి అనుమతులు లేకుం డా కిన్నెరసాని వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. అదనపు ఎస్సై నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని బుడ్డగూడెం గ్రామశివారులోని కిన్నెరసాని వాగు నుంచి ఎలాంటి –అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లోడు చేసుకుని వస్తున్న లారీ(టీఎస్36టీ4438)ని అదనపు ఎస్సై నాగభిక్షం పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక లారీని స్టేషన్కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.